విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 23,నవంబర్ 2023

# తిరుమల ఎస్టేట్ అగ్రసేని యజమాని బికే సింగ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## - సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు

**విశాలాంధ్ర - నంద్యాల :** నంద్యాల జిల్లా పాణ్యం నియోజవర్గం కవులూరులో ప్రభుత్వ కాల్వ పోరంబోకు భూములను, వందల ఎకరాలను భూకబ్జాలు చేసి ప్రభుత్వ అనుమతి లేకుండా తిరుమల గ్రీన్ సొసైటీ పేరుతో వెంచర్లుగా వేసి అమ్ముతున్న అగ్రసేని ఎస్టేట్ యాజమాని బికే సింగ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆక్రమించిన ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు పాతి పేద ప్రజలకు పంచుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్ లు ప్రభుత్వ అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాలలో తిరుమల ఎస్టేట్, అగ్రసేనీ పేర్లతో బికే సింగ్ కొంతమంది రెవెన్యూ అధికారులను అవినీతి లంచాలతో లొంగదీసుకుని వేల ఎకరాల

ప్రభుత్వ భూములను భూకబ్జాలు చేసి వెంచర్లుగా వేసి అమ్ముకుంటున్నాడన్నారు. పోలీసులను, రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకొని తన పని చేసుకుని పోతున్నాడని ఇప్పటికైనా ప్రభుత్వ, రెవెన్యూ అధికారులు, పోలీసు యంత్రాంగం భూములను స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పేద ప్రజలకు పంచుతామన్నారు.

# శిరీష పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి : ఏఐవైఎఫ్

**విశాలాంధ్ర-డోన్ :** తెలంగాణ కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన శిరీష పోటీని జీర్ణించుకోలేక ప్రధాన పార్టీలు దాడి చేసిన వారిని శిక్షించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ యువత కూడా రాజకీయాలకు రావాలని మేధావులు కోరుతుండగా ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవరించి దాడి చేసినవారిపై కేసు నమోదు చేసి శిక్షించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల సంఘం కలుగజేసుకొని శిరీష కు భద్రత కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేసే హక్కు ఉందని అన్నారు. చట్టసభల్లో ప్రజాప్రతినిధులు నిరుద్యోగ సమస్యలు పట్టించుకోకుండా ఉండటంతో ఆవేదనకు గురైన శిరీష చట్టసభల్లో నిరుద్యోగుల గొంతుకై వినిపించాలని నిరుద్యోగ యువతీ ఎన్నికల్లో పోటీ చేసిందని, ఆ యువతిపై ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక ఎక్కడ ప్రధాన పార్టీల సీట్లకు చిల్లులు పడతాయో అని భయంతో శిరీషపై దాడి చేయించారని ఆరోపించారు. ఈ దాడులను ఏఐవైఎఫ్ గా తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, నాగరాజు,డోన్ పట్టణ కార్యదర్శి రాఘవేంద్ర,ప్రసాద్ పాల్గొన్నారు.

# మురుగునీరు తొలిగేదెలా...?

**విశాలాంధ్ర - వెలుగోడు :** ఒక రోడ్డు వేయాలంటే, రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజి తో సహా రోడ్డు కు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. కానీ నాయకులు, అధికారులు ఇవేమీ ప్లానింగ్ లేకుండా గుడ్డిగా ఇష్టమొచ్చినట్లు రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల ఆఖరుకు ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.ఇలాంటి పరిస్థితి వెలుగోడు మండలం లోని రేగడ గూడూరు గ్రామంలో నెలకొంది. బస్టాండ్ సమీపంలోని మసీదు వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశారు. ఈ రోడ్డు వేసి కొన్ని సంవత్సరాలు కావస్తుంది. రోడ్డు నిర్మాణం చేసేటపుడు ఇరువైపులా డ్రైనేజి నిర్మాణం చేపట్టలేదు. రోడ్డు కూడా మసీదు వద్ద లో లెవల్ లో నిర్మించారు. రోడ్డు ఇరువైపులా ఉన్న ప్రజలు వాడుతున్న నీళ్లు రోడ్డు పై పారి మురికిగా తయారవుతుంది. ఈ మురుగునీటి లోనే ప్రజలు రోజు తిరగాల్సి వస్తుంది. అంతేకాకుండా ఈ మురుగునీరు వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ విషయం పై వివరణ కోసం గ్రామ కార్యదర్శిని చరవాణి ద్వారా ఎన్ని సార్లు ప్రయత్నించినా అందుబాటులో కి రాలేదు. సర్పంచ్ మహిళ కావడంతో ఆమె భర్త ను సంప్రదించగా గ్రామ పెద్దలు చేయాలి కదా అని వివరణ ఇచ్చారు. సర్పంచ్ మీరే కదా, ఈ పనులన్నీ మీరే కదా చేయాల్సింది అంటే మౌనమే సమాధానం

డ్రైనేజీ కాల్వ లేక రోడ్డు పై పారుతున్న మురుగునీరు

అయింది. సర్పంచ్ ఒకరు పెత్తనం గ్రామ పెద్దలది అని చెప్పకనే చెబుతున్నట్లు తోస్తుంది. మరి ప్రజల కు ఈ మురుగునీరు బెడద ఎన్నటికీ తీరేను..

# ప్రారంభానికి నోచుకోని నూతన పి.హెచ్.సి.

**విశాలాంధ్ర - వెలుగోడు :** ప్రజలందరికీ వైద్యం అందుబాటులోకి తెస్తానన్న ప్రభుత్వం కోట్లాది రూపాయల తో పూర్తయిన ఆరోగ్య కేంద్రాల ను త్వరగా ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది.మండలం లోని వేల్పనూరు గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద రూ.2కోట్ల నిధుల తో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మించారు.ఈ భవన నిర్మాణం పూర్తయిన కూడా ప్రారంభానికి నోచుకోక పోవడం శోచనీయం. నాయకుల కోసమే ఈ భవనం ఇంకా ప్రారంభానికి నోచుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. త్వరగా ప్రారంభించి ప్రజల కు అందుబాటులో కి తేవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర - చాగలమర్రి :** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి వెంకటరమణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించారు.అనంతరం మండలం లోని గొట్లూరు గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి కార్యక్రమం నిర్వహణపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వివిధ రకాల వైద్య పరీక్షలు,చికిత్సలు అందుబాటులో ఉంటాయని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో వైద్యులు అంజలి, సూపర్వైజర్లు రామలింగారెడ్డి,సీతారాముడు,ఎంఎల్హెచ్పి భాగ్యనాయక్, వైద్య,ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంధాలయం తనిఖీ

**విశాలాంధ్ర - బనగానపల్లె:** బనగానపల్లె శాఖ గ్రంధాలయాన్ని కర్నూలు జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు మద్దూరుసుభాష్ చంద్రబోస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి బషీర్ అహ్మద్‌తో మాట్లాడుతూ గ్రంథాలయ సమస్యలు అడిగి తెలుసుకు న్నారు .ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ గ్రంధాలయ బాత్రూంలో నీరు సక్రమంగా బయటికి వెళ్లడం లేదని తెలియజేశారు. గ్రంథాలయ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ ఎస్టిమేషన్ వేసి పంపించవలసిందిగా తెలిపినట్లు పేర్కొన్నారు.

## పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

**విశాలాంధ్ర - నందికొట్కూరు :** పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని వైసిపి మండల అధ్యక్షులు రవి యాదవ్ అన్నారు. బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామం సచివాలయం -2, లో ఎంపీటీసీ సురేష్, అయ్యన్న, గోవుల వెంకటశేషన్న ఆధ్వర్యంలో నిర్వహించిన వై ఎ పి నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమం నిర్వహించారు. కొణిదెల గ్రామంలో సంక్షేమ పథకాల బోర్డును స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ పబ్బతి జ్యోతి, రవి, నాగటూరు సర్పంచ్ సుజాతమ్మ, జే సి ఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాగటూరు రియాజ్, అమర్నాథ్ రెడ్డి, ఎంపిటిసిలు సురేష్ యాదవ్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలపై ప్రజలకు అవగాహన

**విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్:** శ్రీశైలం నియోజకవర్గం శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అర్బన్ కాలనీ సచివాలయ15,16 వార్డు పరిధిలో కౌన్సిలర్లు, నాయకులు, సచివాలయ కన్వీనర్, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ జగనన్న ఎందుకు కావాలి వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైయస్ఆర్ ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని ఆశీర్వదించాలని వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, నాయకులు సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు వార్డు ఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచుల నిధులు కాజేసిన ఘనత వైసీపీదే

**విశాలాంధ్ర - చాగలమర్రి :** రాష్ట్రంలో ఏ ప్రభుత్వం లేని విధంగా గ్రామపంచాయతీలో సర్పంచుల నిధులను సైతం కాజేసిన ఘనత ఒక వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. మండలంలోని మల్లె వేముల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న మాజీ మంత్రికి టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఒక్క అవకాశం అని చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, నిరుద్యోగులను గాలికి వదిలేసారన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో సాగు, తాగు నీటి వనరులను విస్మరించారు. గ్రామాల్లో అభివృద్ధి జాడే కనిపించడం లేదని ఆరోపించారు.అభివృద్ధిని గాలికి వదిలేసి టిడిపి నాయకుల ,కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా వైసీపీ ప్లి చేస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే 18 సంవత్సరాలు నిండిన మహిళకు నెలకు రూ1500 లు,రాష్ట్రంలోని మహిళలందరికీ ఆయా జిల్లాల వారీగా ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను

ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు టిడిపికి ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు సహకరించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఆన్సర్ భాష,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి నాయకులు కొలిమి హుసేన్‌వళి,ఈదుల ప్రతాప్‌రెడ్డి,మాజీ సర్పంచ్ శాస్త్రి,ప్రమోద్,నరసింహా,సురేష్,రాజా,శివరాం రెడ్డి,రజాక్,బషీర్,జెట్టి నాగరాజు,గఫార్,అజీం,ఇర్షాద్,రియాజ్,శేఖర్ రెడ్డి,టైలర్ ఖాధర్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**విశాలాంధ్ర -బేతంచెర్ల :** మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో అడవి పందుల వేట కోసం పెట్టిన విద్యుత్ వైర్లు తగిలి అదే గ్రామానికి చెందిన పిట్టల మాదన్న (49) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకున్నది.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు బుగ్గాని పల్లి గ్రామానికి చెందిన పిట్టల మాదన్న మేకల కాపరిగా గోదుమారి ఎల్లమ్మ

కొండ ప్రాంతానికి వెళ్లగా మంగళవారం విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందాడు.అదే గ్రామానికి చెందిన బోయ వెంకట రాముడు,బోయ జయ రాముడు,వడ్డే కప్పిట గాడు అలియాస్ మధు అడవి పందుల వేట కోసం విద్యుత్ వైర్లు ఏర్పాటు చేశారు.మేకల కాపరిగా వెళ్లిన పిట్టల మాదన్న విద్యుత్ వైర్లను గమనించక వైర్లను తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. అయితే పందుల వేట కోసం పెట్టిన వాళ్లు తమపైకి కేసు వస్తుందన్న భయంతో గ్రామ సమీపంలోని ముది గేటమ్మ పొలాల

మృత దేహాన్ని వెలికి తీస్తున్న పోలీసులు

సమీపంలో గల రైల్వే ట్రాక్ ప్రక్కన పూడ్చి పెట్టారు. మృతి చెందిన భార్య,బంధువులు మంగళవారం రాత్రి,బుధవారం ఉదయం గాలించగా రైల్వే ట్రాక్ ప్రక్కన పూడ్చిన గుంతను చూసి అనుమానం తో స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. సిఐ.ప్రియతమ రెడ్డి, ఎస్ ఐ శివ శంకర నాయక్ తమ బృందం తో సంఘటన స్థలానికి చేరుకొని పూడ్చిన గుంతను పంచనామా నిర్వహించి మృతదేహాన్ని వెలికితీశారు.భార్య సరస్వతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శివశంకర్ నాయక్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.

## సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**విశాలాంధ్ర - నంద్యాల :** నంద్యాల పట్టణం నడిగడ్డలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషాలు రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. ఓల్డ్ టౌన్ ను న్యూ టౌన్ గా మారుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఇప్పటివరకు పలు రోడ్ల శంకుస్థాపన చేయడం జరిగిందని, నేడు నడిగడ్డ మెయిన్ రోడ్ 60లక్షల రూపాయలతో నిర్మించబోతున్న సిసి రోడ్ కు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఎమ్మెల్యే శిల్పా రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలో మునిసిపల్ చైర్మెన్ మాబునిసా, వైస్ చైర్మెన్ గంగిశెట్టి శ్రీధర్, మహానందిశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నాగభూషణం, కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, సమద్, సాదిక్

బాషా, మాజీ కౌన్సిలర్ చాంద్ బి తదితరులు పాల్గొన్నారు.

## సాధికార బస్సు యాత్రకు తరలిన వైసీపీ నాయకులు

**విశాలాంధ్ర - కొలిమిగుండ్ల :** మండలంలోని ఆయా గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీగా బనగానపల్లికు వస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమానికి బుధవారం తరలి వెళ్లారు. వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు 150 వాహనాలలో కొలిమిగుండ్ల నుండి బనగానపల్లెకువెళ్లారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు పొందిన లబ్దిని, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపేందుకు సాధికార బస్సు యాత్రను ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని తెలిపారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నరు.

## జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు నవ్యశ్రీ ఎంపిక

**విశాలాంధ్ర - చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న నవ్య శ్రీ అనే విద్యార్థిని జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.కోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినంద సభలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యార్థిని ఈనెల 4,5, 6 తేదీలలో ఒంగోలులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ 17 బాలికల విభాగంలో జిల్లా జట్టు తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైందన్నారు. జనవరి నెలలో రాజస్థాన్ లో జరగబోయే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 బాలికల సాఫ్ట్ బాల్ పోటీలందు మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుంది అన్నారు. ఎంపికైన విద్యార్థిని,పిడి దాదాపీర్,పిఈటి భారతి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, శివశంకర్, అంబటి రాజశేఖర్ రెడ్డి,నారాయణమూర్తి,మాబు బాషా, సుబ్రహ్మణ్యం, సురేశప్ప ,సహదేవరెడ్డి, భాస్కర్ రెడ్డి, సూర్య బాబు, భవాని ఉపాధ్యాయేతర సిబ్బంది బసవరాజు, శైలజ, మధురిమలు అభినందనలు తెలియజేశారు.

## అనాధ శరణాలయానికి విరాళం

నగదును అందిస్తున్న ఉపాధ్యాయులు

**విశాలాంధ్ర - రుద్రవరం :** ఆళ్లగడ్డ పట్టణంలోని స్ఫూర్తి అనాధ శరణాలయానికి మండల కేంద్రం రుద్రవరంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ,యాజమాన్యం సేకరించిన 12వేల నగదు ను నిర్వాహకులకు అందజేశారు. బుధవారం స్ఫూర్తి అనాధ శరణాలయం నిర్వాహకులు నాగేశ్వర రెడ్డికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడా ప్రసాద్ , ఉపాధ్యాయులు విద్యార్థులతోకలిసి నగదు విరాళమును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడ ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశ నుంచి సామాజిక కార్యక్రమాలలో తాము ముందుంటామని తమ తల్లిదండ్రుల సహకారంతో డబ్బులు సేకరించి అనాథలకు చేయూతనిచ్చేందుకు తమవంతుగా ఈ చిన్న మొత్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన చైతన్య స్కూల్ యజమాన్యం కు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుసేని, మహాలక్ష్మి ,భాగ్యశ్రీ ,సౌజన్య ఖైరున్ సా బేగం, శశి భాయ్, షబానా విజయలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**OFFICE OF THE BETHAMCHERLA NAGARAPANCHAYAT**
**e-Procurement Tender Notice**

The Municipal Commissioner, Bethamcherla Nagarapanchayat, Nandyal Dist., Andhra Pradesh State.,inviting Tenders vide, Tender Notice No.
**Roc.No. 375/BTC- Special grants /2022-23/2024-E1, Dated. 22-11-2023** in Bethanmcherla Nagarapanchayat.

| | |
|---|---|
| 1. Total No. of works | : 2 work under Special Grant 2022-23 |
| 2. Total value of works | : 280 Lakhs under Special Grant 2022-23. |
| 3. Name of Works | : Laying of CC Drain & CC Road in various places in Bethamcherla NP |

| | |
|---|---|
| The First call Bid can Download on AP e-Procurement portal from | 23-11-2023 to 07-12-2023 (15.30 Hrs) |
| Due date for submission of bid | 07-12-2023 @ (16:00 Hrs). |
| Bid Opening Date | 07-12-2023 @ (16:30 Hrs). |

Please visit **www.apeprocurement.gov.in** portal for further details.

Name & address of the officers to Contact : Municipal Commissioner : 9110520903
: Municipal Engineer : 8143334320

**Municipal Commissioner**
**Bethamcherla Nagarapanchayat**

**Pay water eharges & property tax and D&O trade license fees, eneroachment fees and cooperate in the Developmental Activities in Bethamcherla Nagarapanchayat.**

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 23,నవంబర్ 2023



# మెగా డీఎస్సీ ఇవ్వకపోతే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం

- ▶▶మాటిచ్చి మోసం చేసిన జగన్
- ▶▶ఒక్క డీఎస్సీ లేదు.. ఒక ఉద్యోగం లేదు
- ▶▶డీఎస్సీ అభ్యర్థులు ఆందోళన

**విశాలాంధ్ర - కర్నూలు సిటీ :** రాష్ట్రంలో ఖాళీగా 25వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీకి మెగా డీఎస్సీ ఇస్తానని వైస్ జగన్ ఎన్నికల ముందు చెప్పి నాలుగున్నర ఏళ్లుగా ఒక్క డీఎస్సీ ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడ ఇవ్వకుండా విద్యార్థులను ,నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని మెగా డీఎస్సీ ఇవ్వకపోతే నిరుద్యోగుల తిరుగుబాటు తప్పదని ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడిస్తామని ఎపి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ద్రవిడ సురేష్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు లు హెచ్చరించారు. బుధవారం బిర్లా గేటు నుండి కలెక్టరేట్ వరకు డీఎస్సీ అభ్యర్థులు భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు ఒక్కటే అని నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలని పదేపదే చెప్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలన్నారు. అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక అరా కొరా పాఠాలు చెబుతున్నారని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం అంటే ఇదేనా అని వారు ప్రశ్నించారు. నాడు నేడు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారనీ కానీ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే ఈ ఖర్చు అంతా వృధా అన్నారు సౌకర్యాలతో పాటు ఉపాధ్యాయుల కూడా అవసరమే అప్పుడే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు వారి పిల్లలు ఎవరైనా ప్రభుత్వ పాఠశాలలో చదివితే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల వారి సమస్యలు వారికి తెలుస్తాయని వారి పిల్లలు ఇతర రాష్ట్రాలు దేశాలలో చదివిస్తుంటే పేద విద్యార్థుల బాధలు ఎలా తెలుస్తాయన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో25000 ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని వాటిని మెగాడీ చేసి ఇచ్చి భర్తీ చేస్తా అని చెప్పారు కానీ ఇంతవరకు ఒక్కటంటే ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు నిరుద్యోగులు ఆందోళన చేసినప్పుడల్లా త్వరలో డీఎస్సీ త్వరలో డీఎస్సీ అని ప్రకటిస్తున్నారే తప్ప నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. ఇప్పటికీ అనేక మార్లు ఖాళీలు అడిగారు కానీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఒకసారి 5000 పైచిలుకు మరోసారి 8,000 పైచిలుకు మరోసారి 17,000 ఖాళీలు ఉన్నాయని చెప్తున్నారు కానీ దానిపైన నిర్దిష్టమైన ప్రకటన ఎందుకు చేయలేదు. అప్పుడేమో మెగాడీ చేసి అని చెప్పి నిరుద్యోగులను నట్టేట ముంచేసి ఇప్పుడు మినీ డీఎస్సి అని చిలక పలుకులు పలుకుతున్నారని మెగా డీఎస్సీ ఇవ్వకపోతే నిరుద్యోగుల తిరుగుబాటు తప్పదన్నారు. అమ్మ ఒడి విద్యాదీవెన ఒకేసారి ఇవ్వకుండా నాలుగు విడతల్లో నాలుగు సార్లు బటన్ నొక్కుతున్నాడని అయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే ఒకే ఒక్కసారి బటన్ నొక్కితే ప్రభుత్వం కూలిపోక తప్పదన్నారు నిరుద్యోగులు ప్రజాప్రతినిధులను పాలకపక్షాన్ని రాజకీయ నిరుద్యోగులుగా మార్చే శక్తి నిరుద్యోగులకే ఉందన్నారు వెంటనే మెగా డీఎస్సీ ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేసి ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.ఈధర్నాకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య నగరనాయకులు హుస్సేన్ భాష, రాంబాబు, నారాయణ, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## కొండ ప్రాంతాల్లో పెంట ఏర్పాటు చేయవద్దు

**విశాలాంధ్ర - ఆదోని రూరల్ :** గ్రామాలలో ఎక్కువ మంది ప్రజలు కొండ సరిహద్దుల్లో ఆవులు,మేకలు,గొర్రెలు వంటి పెంపుడు జంతువుల పెంటని ఏర్పాటు చేసుకోవడం సరైంది కాదని ఫారెస్ట్ రేంజ్ అధికారి తేజస్వి బుధవారం విశాలాంధ్ర పత్రిక ద్వార ప్రజలకు తెలియజేశారు.ఎత్తైన కొండలలో లోతైన స్వరంగాలు,పొదలు ఉండడంతో చిరుతలు,తోడేలు వంటి అడవి జంతువులు తల దాచుకుని ఉంటూ రాత్రి వేళల్లో ఆహారం కోసం కొండ దిగి రావడంతో పెంపుడు జంతువులపై వేటాడే ప్రభావం ఉంటుందని ప్రజలు గమనించాలన్నారు.ఇదే సంఘటన కోసిగి మండల కేంద్రంలో తిమ్మప్ప కొండ సమీపంలో పెంపుడు జంతువులపై చిరుతలు దాడి చేసి ప్రాణ నష్టం జరిగిన సంఘటనలో చూసామన్నారు. గ్రామాలలో అధిక సంఖ్యలో రైతులే ఉంటారని, రాత్రి వేళల్లో పొల్లాలకు వెళ్లే సమయంలో టార్చ్ లైట్ తప్పనిసరిగా ఈ వెంట తీసుకు వెళ్లాలని సూచించారు. చిరుతల సంచరిస్తున్నాయి. అన్న సమాచారం ఉన్న ప్రాంతాలలో రాత్రి వేళల్లో ఒంటరిగా తిరగవద్దని తెలియజేశారు. పెంపుడు జంతువుల పెంట కొండ సరి హద్దు ప్రాంతాల్లో కాకుండా ఆరుబయట ప్రదేశాల్లో పెంటను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కోసిగి కొండ ప్రాంతాల్లో చిరుతలు సంచరిస్తున్నాయన సమాచారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని,ఎన్ని ఉన్నాయో ఫుటేజీ ఆధారంగా నిర్ధారణ చేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు.అడవి జంతువుల ప్రభావం వలన నష్టం చేకూర్చినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, ఫారెస్ట్ అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించాలని ఆమె కోరారు.

### పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం

**విశాలాంధ్ర - పెద్దకడబూరు :** మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పల్లవి, నరేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 16.20 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం జరిగింది. బుధవారం వైసీపీ నాయకులు నాగరాజు, అంజినయ్య, హనుమప్ప, వెంకటేశ్ లు ప్రహరీ గోడకు వైట్ వాష్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లవి, నరేష్ కుమార్ లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

### కారుణ్య నియామక పత్రం అందజేత

**విశాలాంధ్ర - కర్నూలు సిటీ :** నగర పాలక సంస్థ నందు ప్రజారోగ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ తన భర్తను కోల్పోయిన ఓ మహిళకు ప్రభుత్వం తిరిగి అదే ఉద్యోగాన్ని కారుణ్య నియామకం కింద నియమించింది. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని బుధవారం నగర మేయర్ బి.వై. రామయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికురాలికి అందజేశారు. నగర పాలక సంస్థలో మల్లెపోగు ఈశ్వరయ్య అనే పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ 2019వ సంవత్సరం సెప్టెంబర్ 15న అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భార్య మల్లెపోగు లీలావతికి ప్రభుత్వం అదే ఉద్యోగ అవకాశాన్ని కల్పించింది. కార్యక్రమంలో నగర పాలక అధికారి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

### జగన్ తోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యం

**విశాలాంధ్ర - క్రిష్ణగిరి :** జగన్ తోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని మరి ఎవరి వల్ల కాదని మండల అధ్యక్షుడు డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్కసారం గ్రామ సచివాలయంలో వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన వాల్ పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం లాల్వన్ పల్లె గ్రామంలో వైయస్సార్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా అందుతున్న వారి ఇండ్ల దగ్గరికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అంటే సంక్షేమ పథకాల అమలు కావాలంటే జగన్ మోహన్ రెడ్డిని మనమందరం మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరాముడు , న్యాయవాది మహేష్ మహేశ్వర్ రెడ్డి , మాధవ లక్ష్మిరెడ్డి, మద్దిలేటి, పెద్దోడి సురేష్, మైదానం, గోవిందు, దస్తగిరి, వడ్డే రాజు , మల్లీ, ఘనమద్ది తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప కు ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర - వెల్దుర్తి :** వెల్దుర్తి లోని అయ్యప్ప స్వామి ఆలయం బుధవారం నాడు స్వామి శరణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. కార్తీక మాసం కావడంతో మాలధారణ స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తొలుత వినాయకునికి, సుబ్రహ్మణ్య స్వామికి అష్టోత్తర పూజ చేసిన అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహానికి మాలాధారణ స్వాములు అభిషేకం చేశారు. అనంతరం మూలవిరాట్ కు ఆకు పూజ చేసి ప్రత్యేకంగా అలంకరి ంచారు. ఆ తర్వాత మహా మంగళారతి ఇచ్చారు. మాలదారణ స్వాములు స్వామిశరణం అంటూ చేసిన శరణాలతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

### కాంట్రాక్ట్ ఉద్యోగ ప్రకటన

కర్నూలు జిల్లా ఆదోని మండలం సాదాపురం 33/11 కె.వి.సబ్ స్టేషన్ నందు పొరుగుసేవ పద్దతిలో పనిచేయుటకు ఈ క్రింది అవుట్ సోర్సింగ్ సిబ్బంది కావలెను.

**స్కిల్డ్ : 4, క్వాలిఫికేషన్ :** ఐటీఐ ఇన్ ఎలక్ట్రిషియన్ 60శాతం కంటె ఎక్కువ మార్కులు

పైన తెలిపిన కేవలం అవుట్ సోర్సింగ్ పద్దతిలోనే నియమించబడును. ఇది కేవలం తాత్కాలికం మాత్రమే. వాటిని భర్తి చేయుటకు గాని మార్పు చేయుటగాని పూర్తిగా రద్దు చేయుటకు గాని కాంట్రాక్టర్ కే వుండును. అభ్యర్థులు వారి బయోడేటా, ధృవీకరించిన విద్యార్హత పత్రములతో, మీ సేవ ద్వారా జారీ చేయబడిన ఇతర ధృవపత్రములను జతచేసి కవర్పైన ఉద్యోగం పేరు వ్రాసి సీల్డు కవరు ద్వారా క్రింద తెలపిన అడ్రస్సుకు 25-11-2023 సాయంత్రం 5 గంటల లోపు పంపవలెను. స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

**అడ్రస్సు :** కె. మోహన్, కాంట్రాక్టర్, ఇంటి నెం.21/142/16బి, ఎస్కేడీ కాలనీ జీరో రోడ్డు, ఆదోని-518301.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కర్నూల్ విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

Tender Notice No. 01/EE/RIC/KNL/2023 -24 dated: 22.11.2023

కర్నూలు జిల్లా యందు 20.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 1 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 29.11.2023 టెండరు స్వీకరణకు చివరి తేది 06.12.2023 మ॥ 3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్.

## కన్నడ ఉర్దూ భాషలను కొనసాగించండి

**విశాలాంధ్ర - హొలగుంద :** హొలగుంద జిల్లా పరిషత్ హై స్కూల్ లో అమలవుతున్న సిబిఎస్సి సిలబస్లో కన్నడ ఉర్దూ భాషలను కొనసాగించాలని వైకాపా సీనియర్ నాయకుడు ఈసా మండల గడినాడు కన్నడ యువకజన సంఘం అధ్యక్షుడు హచ్ శివన్న గౌడ్ డిమాండ్ చేశారు. సిబిఎస్సి కేవలం తెలుగు లాంగ్వేజ్ కు ప్రాధాన్యత ఇచ్చారని కన్నడ ఉర్దూ భాషలను కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు. కన్నడ ఉర్దూ భాషలను సిబిఎస్సి సిలబస్ లో కొనసాగించాలంటూ ఫిర్యాదించిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపించారు. ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదివిన కన్నడ ఉర్దూ విద్యార్థులకు హఠాత్తుగా సీబీఎస్ఈ సిలబస్ లో చేర్పించి ఆంగ్ల బోధన చేయడం వల్ల ఇబ్బందికరంగా ఉన్నదని వాపోయారు. కన్నడ ఉర్దూ లాంగ్వేజ్ను కొనసాగించకపోతే పాఠశాలలను మూసివేసి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కన్నడ ఉర్దూ చదివిన పిల్లలకు తెలుగు లాంగ్వేజ్ లో చదవాలంటే ఇబ్బందికరంగా ఉన్నదని వాపోయారు. ఎన్నో ఏళ్ల నుండి తమ పిల్లలు కన్నడ ఉర్దూ మీడియం లో చదువుతున్నారని జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి అవగాహన సదస్సులు జరపకుండా ప్రజలకు తెలియకుండా గుట్టుచప్పుడుగా సీబీఎస్ఈ సిలబస్ ను ప్రవేశపెట్టారంటూ మండిపడ్డారు. కన్నడ ఉర్దూ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇతర భాషలను చదవాలంటే మానసికంగా కృంగిపోతున్నారని అలాగే విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందారు. సిబిఎస్సి సిలబస్ లో కన్నడ ఉర్దూ లాంగ్వేజ్ ను కొనసాగించాలంటూ హెడ్మాస్టర్ నజీర్ అహమద్తో బుధవారం వాగ్వాదం చేశారు. విద్యార్థులతో నినాదాలు చేసి ఆందోళన చేశారు. సీబీఎస్ఈ సిలబస్లో కన్నడ ఉర్దూ భాషలను కొనసాగించాలని రాష్ట్ర కార్మికా శాఖామంత్రి గుమ్మనూరు జయరాం డిఈఓ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సుజనకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు విజ్ఞప్తి చేశారు. హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కన్నడ ఉర్దూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అయితే సీబీఎస్ సిలబస్ లో ఉన్న నిబంధనను తప్పకుండా పాటించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. ఆందోళనలో పాఠశాల కమిటీ చైర్మన్ సిద్దయ్య మండల గడినాడ యువక సంఘం నాయకుడు శివన్న గౌడ్ వైకాపా సీనియర్ నాయకుడు ఈసా వార్డు మెంబర్లు హమీద్ సుభాన్ అబ్దుల్ రెహమాన్ ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు బక్షి భాషా ఆతావుల్లా రుద్ర గౌడ గౌసిద్దప్ప నాగరాజు స్వామి రవికాంత్ అమౌంట్ విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలి

### కళాశాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ బృందం

**విశాలాంధ్ర - కర్నూలు సిటీ :** కర్నూలు నగరంలోని కెవిఆర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న పేర్కొన్నారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాలను సందర్శించారు. అనంతరం అయన మాట్లాడుతూ కెవిఆర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఇతర ప్రాంతానికి బదిలీ కావడంతో ఈ కళాశాలకు ఇంఛార్జ్ ప్రిన్సిపాల్గా సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న కుమార్ని నియమించారు. అయితే ఆయన కూడా రెండు కళాశాలలను నిర్వహించేందుకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ కూడా సెలవులో వెళ్తే, కళాశాలను నిర్వహించేందుకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కెవిఆర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని కోరారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.శరత్ కుమార్,నగర అధ్యక్ష, కార్యదర్శులు చంటి, మునిస్వామి,నగర నాయకులుశివరాజ్,శేఖర్,రవి, పాల్గొన్నారు.

### బంగారు భవిష్యత్తుకు మళ్లీ జగనే సీఎం కావాలి

**యువనేత గుమ్మనూరు ఈశ్వర్**

**విశాలాంధ్ర - ఆస్పరి :** రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం జగన్మోహన్రెడ్డిని మళ్లీ సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోనే బిల్లేకల్లు గ్రామ సచివాలయ కేంద్రంలో 'ఆంధ్రప్రదేశ్కు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల సమాచారం బోర్డును యువ నేత గుమ్మనూరు ఈశ్వర్, సర్పంచ్ శ్రీనివాసులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపిఎం రాఘవేంద్ర, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎంతమందికి, ఎంతమేర లబ్ధి జరిగిందో సంక్షేమ సమాచార బోర్డులో ఉన్న రూ.25,08,79,670 కోట్లు వివరాలను వెల్లడించారు. అనంతరం యువనేత గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకొని ముందుకు సాగుతుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి 2024లో మళ్లీ జగన్మోహన్రెడ్డిని సీఎంగా చేసుకునే బాధ్యత ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని కోరారు. సచివాలయం నుండి వందలాదిమంది నాయకులుతో ర్యాలీగా బయలుదేరి బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన వైయస్సార్సీపి పథకాన్ని గుమ్మనూరు ఈశ్వర్ చేతులు మీదుగా జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య, ఎంపీపీ సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, సీఈఓ అశోక్, జెసిఎస్ కన్వీనర్ బసవరాజు, సీనియర్ నాయకులు హనుమంతు రెడ్డి, శివమూర్తి, నాగరాజు, ఎంపీటీసీలు సుంకులమ్మ, ప్రకాష్, తిమ్మప్ప, రాధాకృష్ణ, ఎంపీడీవో రాణెమ్మ, ఈఓఆర్డి నరసింహారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీలే..

**విశాలాంధ్ర - కోసిగి :** బిజెపి పార్టీ నుండి మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బిసి కులస్తులకు ఇస్తామని హైకోర్టు సీనియర్ అడ్వకేట్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాముడు అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో ఐదు నియోజకవర్గాలు బీసీ కులస్తులకు, ఒక నియోజకవర్గం ఎస్సీలకు, మరో నియోజకవర్గం ఓసీలకు ఇచ్చే విధంగా కృషి చేస్తామని, రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి,మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తో చర్చించి సీట్లు ఇస్తామన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నుంచి ఏ అభివృద్ధి జరగలేదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడి పై అధికార పక్షం నాయకులు విమర్శించడం, అధికార పక్షంపై ప్రతిపక్షాలు విమర్శించడం తప్ప ఆంధ్ర రాష్ట్ర ప్రజల అభివృద్ధిని ఇరు పార్టీ నాయకులు మరిచారన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తే బీసీలకే ముఖ్య మంత్రి పదవి ఇస్తామని చెప్పడం జరిగిందని , బీసీల అభివృద్ధి ఒక్క బీజేపీ పార్టీతోనే సాధ్యమన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కడిదొడ్డి గ్రామంలో బొంపల్లి అయ్యన్న కుటుంబ సభ్యులపై కౌతాళం మండలం డంబలదిన్నె గ్రామానికి చెందిన వారు దాడులు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసి వారం రోజులు అయినా ఇంతవరకు వారిపై కేసు నమోదు చేయలేదని,వారిని అదుపులో తీసుకోవడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. చట్టం ముందు అందరూ సమానమేననీ, చట్టానికి లోబడి పని చేయాలన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అదుపులో తీసుకుని కేసు నమోదు చేయాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.అనంతరం అక్కడి నుంచి ఆర్లబండ గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హనుమంతు గౌడ్ ,తమ్మారెడ్డి, మారెన్న, గుడ్ల,ఈరన్న,శ్రీనివాసులు,చంద్ర,నరసింహులు,ఈరమ్మ పాల్గొన్నారు.

### మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**విశాలాంధ్ర- కర్నూలు :** విశాఖపట్నం హార్బర్లో జరిగిన అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయిన బోట్ల యజమానులకు, డ్రైవర్లకు, పనిచేస్తున్న కళాశీలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామాంజనేయులు ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అత్యంత దారుణం గా జరిగిన ఈ ప్రమాదంలో ఒక్కో బోటుకు 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు బోటు యజమానులకు నష్టం జరిగింది. అందులో పని చేస్తున్న కళాశీ కార్మికులకు,బోర్డ్ డ్రైవర్లకు, ఆరు నెలలకు పైగా ఉపాధి కోల్పోవడం జరుగుతుంది. వారు కోలుకునేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం సహాయ చర్యలు తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకోవాలి.జరిగిన ప్రమాదంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలను తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి

**విశాలాంధ్ర - మంత్రాలయం :** నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పని చేస్తున్న ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని బుధవారం కర్నూలులోని కలెక్టర్ కార్యాలయం నందు ఎన్ఆర్జీఎస్ పీడీకి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ఉపాధి హామీ పథకం కింద చిన్న కారు రైతులకు టెంకాయ చెట్లను ఇచ్చినట్లు తెలిపారు. వీటికి సంబంధించిన నిర్వహణ ఖర్చులను మాత్రం రైతులకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి రైతులకు నిర్వహణ ఖర్చులను తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రంగన్న, రాముడు, వెంకటేశ్, శ్రీరామ్, ఆంజనేయ, సోమన్న, రాజు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**విశాలాంధ్ర - పెద్దకడబూరు :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో పెద్దకడబూరులోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకు మాత్రమే కరువు మండలంగా ప్రకటించారని, కరువు సహాయక చర్యలు చేపట్టడంలో వైసీపీ ప్రభుత్వం మొద్దునిద్ర వహిస్తుందని దుయ్యబట్టారు. పులికనుమ,రాయల చెరువులను చేపల చెరువుగా మార్చారని ఆరోపించారు. మిరప పంటకు పులికనుమ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలన్నారు. డిసెంబర్ ఆఖరి వరకు ఎల్ ఎల్ సి ద్వారా సాగునీరు అందించాలన్నారు. లేనిపక్షంలో మిరప రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, పత్తి, వేరుశనగకు ఎకరానికి 40 వేల రూపాయలు, ఇతర పంటలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ , మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, తిక్కన్న, పరమేష్, టిడిపి నాయకులు ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు ఆనందరాజు, మల్లేష్, జోసఫ్, నాగరాజు, తిక్కన్న, రంగస్వామి, లక్ష్మన్న, హనుమంతు, దశరథరాముడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### పెన్షన్ దార్లు కోసం ఆధార్ సెంటర్ ప్రారంభం

**విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైయస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు బయోమెట్రిక్ ఆధార్ సెంటర్ ను ఉపయోగించుకోవాలని మండల అధికారులు రవి కిషోర్ ,చంద్రశేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ పెన్షన్ దారులకు బయోమెట్రిక్ వేలిముద్ర కోసం ఆధార్ సెంటర్ గ్రామాల్లో నుంచి మండల కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆధార్ సెంటర్ ను ఉపయోగించుకోవాలని వారు సూచించారు. గ్రామ ప్రాంతం నుంచి 74 మంది బయోమెట్రిక్ వారి వేలిముద్రలు పడడం లేదని అలాంటి వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొని వారికి బయోమెట్రిక్ ఆధార్ సెంటర్ ఉపయోగించుకోవాలని వారు సూచించారు.

# రాష్ట్ర అభివృద్ధి జగనన్నకే సాధ్యం

**విశాలాంధ్ర - చాగలమర్రి :** రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమని మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు, ఎంపీటీసీ పత్తి నారాయణ,సర్పంచ్ సంజీవ రాయుడు లు తెలిపారు. బుధవారం మండలంలోని గొడిగనూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల ద్వారా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అందించిన ఆర్థిక సహాయ జాబితాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నార న్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలోనే అమలు చేయడం ఎంతో గర్వకారణం అని వారు కొనియాడారు. నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి,వైసిపి నాయకులు తులసయ్య,రమేష్,సంజీవ రాయుడు,సూర్యానారాయణ,లక్ష్మయ్య, ఎంపీడీవో మహబూబ్ దౌలా,తహసిల్దార్ సుభద్రమ్మ,పంచాయితీ కార్యదర్శి దస్తగిరి, సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల పంట రుణాలను మాఫీ చేయండి

**విశాలాంధ్ర - రుద్రవరం :** కేంద్ర ప్రభుత్వం కర్షక, కార్మిక, సామాన్య ప్రజల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 27, 28 న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయండి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ మరియు కార్మిక సంఘాలఐక్యవేదిక ఆధ్వర్యంలో నవంబర్ 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే మహా ధర్నాలో రుద్రవరం మండలంలోని రైతులు ,కూలీలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు , మండల నాయకులు గుర్రం శంకరయ్య రుద్రవరంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. మండలంలోని అప్పనపల్లి ,పెద్ద కంబలూరు,చిన్న కంబలూరు, కొండమాయపల్లి, నరసాపురం, రెడ్డిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలందరికీ అన్నం పెట్టే అన్నదాతల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతుల పంట రుణాలన్నింటిని మాఫీ చేయాలని, ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా అన్ని రకాల పంటలకు సీటు ప్లస్ 50 ఫార్ములా ప్రకారంసమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలని, కార్పొరేట్ అనుకూల ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని రద్దుచేసి సమగ్ర ప్రభుత్వ రంగ పంటల బీమాను ఏర్పాటు చేయాలని, రైతుల పాలిట ఉరితాడు కాగల 2022 ఎలక్ట్రిసిటీ బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ మోటార్ల వద్ద మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ విజయవాడలో జరిగే మహాధర్నాలో రైతులందరూ పాల్గొనాలని వారు కోరారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని,

రైతుల వ్యవసాయ పనులకు కూడా ఉపాధి పనిని వర్తింపజేయాలని, కార్మిక హక్కులను కాలరాసేటటువంటి నాలుగు లేబర్ కోడ్లనురద్దు చేయాలని, అసంఘటితరంగా కార్మికులను రిజిస్ట్రేషన్ చేసి వారికి పెన్షన్ తో సహా సామాజిక భద్రత కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులను ఈఎస్ఐ లో చేర్చాలని, కార్మికుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి బీమా, ఆరోగ్య, ప్రసూతి ప్రయోజన పథకాలను అమలు చేయాలని కోరుతూ జరిగే ఈ ధర్నాలు వ్యవసాయ కార్మికులు,కార్మికులు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. పెరిగిన పెట్రోల,డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు ప్రభావం వల్ల దేశంలోని సామాన్యప్రజలందరి పైన బారాలు మోపిన ప్రధానమంత్రి మోడీ గారికి బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## 27 న పాతపాడు, మీరాపురం సచివాలయాల్లో మెడికల్ క్యాంపు

**విశాలాంధ్ర - బనగానపల్లె :** నంద్యాల జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ ఆదేశాల మేరకు బనగానపల్లి మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాతవాడు, మీరాపురం సచివాలయముల పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు ఎంఎల్‌హెచ్‌పి లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకరుడు ఆధ్వర్యంలో వీక్షిత్ భారత సంకల్ప యాత్ర సమావేశం నిర్వహించడం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో (ఈనెల) నవంబర్ 27 వ తేదీ బనగానపల్లి మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాతపాడు, మీరాపురం సచివాలయాలు నందు మెడికల్ క్యాంపు నిర్వహించి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, పెద్దలకు, బీపి షుగర్, దీర్ఘకాల వ్యాధులకు వైద్య సేవలు అందివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ప్రధానమంత్రి జెన్ ఆరోగ్య యోజన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం వంటి పథకాల గురించి గర్భిణీ స్త్రీలకు, పెద్దలకు ఎంతో ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ఎస్ శివశంకరుడు, ఎంపిహెచ్ఈఓ, పంచాయతీ సెక్రటరీలు, ఆరోగ్య కార్యకర్తలు ఎంఎల్ హెచ్‌పిలు, ఆశ వర్కర్లు, మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పెళ్లి సందర్భంగా ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - బనగానపల్లె :** మండలం పరిధిలోని యనకండ్ల గ్రామంలో, మాజీఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, బిసి ఇందిరరెడ్డి దంపతుల అశీసులతో, గ్రామంలోని టీడీపీ నాయకుడు, బిసి మదన భూపాల్ రెడ్డి,అదే గ్రామానికి చెందిన, కీ.శే. విడిగోటి వెంకటరమణ, కీ.శే.రేణుకాదేవి కుమార్తె పెళ్లి సందర్బంగా ఆర్థిక సాయం అందించడం జరిగింది.

## పట్టణంలో ప్రముఖులను కలిసిన మాజీ ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ :** పట్టణంలో ప్రముఖ వైద్యులు డా. వంశీ ను వారి స్వగృహం నందు శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కిషన్ సింగ్ వీధికి చెందిన అంబా రామ్ సింగ్ ,బాలాజీ సింగ్, గిరిధర్ సింగ్, వారి స్వగృహం నందు శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## పాఠశాలలలో ప్రత్యేక విద్యా బోధన పరిశీలన

**విశాలాంధ్ర- కోవెలకుంట్ల :** ప్రత్యేక విద్య రాష్ట్రపరిశీలనా బృందం చే భవిత కేంద్రాల పాఠశాలలలో ప్రత్యేక విద్యా బోధన పరిశీలన, కోవెలకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవిత కేంద్రం కోవెలకుంట్ల లో నిర్వహించారు. రాష్ట్ర పరిశీలనా బృందం రాష్ట్ర అసిస్టెంట్ ఐ.ఈ ఇంకెల్యూజివ్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ శ్రీమతి రాధిక పరిశీలించారు. వీరితోపాటు జిల్లా కోఆర్డినేటర్ రఘురామిరెడ్డి అసిస్టెంట్ కో ఆర్డనేటర్ శ్రీనివాసులు,మండల విద్యాశాఖాధికారులు ఎస్. వెంకట రామిరెడ్డి, వెంకట సుబ్బయ్య,ప్రదానోపాధ్యాయులు వి.రాజయ్య పాల్గొన్నారు. పాఠశాల లో ప్రత్యేకవిద్యా బోధనకు సంభందించిన రిజిస్టరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సురేశ్ రెడ్డి, భవిత కేంద్రము లో బోధించే ఉపాధ్యాయులు శేషు, ప్రేమకుమారి లు కూడా పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడకు చేరుకున్న రామజన్మభూమి అక్షతలు

**విశాలాంధ్ర - ఉయ్యాలవాడ :** అయోధ్యలో దివ్య రామ మందిర నిర్మాణం పూర్తి కాబోతున్న తరుణంలో భగవాన్‌రామచంద్ర మూర్తి కి వేదమంత్రాలతో పూజించిన పవిత్ర అక్షతలు మండల కేంద్రమైన ఉయ్యాల వాడకు బుధవారం చేరుకున్నాయి. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి,విశ్వహిందూ పరిషత్ ఆళ్లగడ్డ ప్రఖండ కార్యదర్శి ముసాని విశ్వనాథరెడ్డి, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ ప్రఖండ కార్యదర్శి తంబళ్ల మోహనకృష్ణ, విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాధవరెడ్డి, దాసరి నాగేంద్ర, దాసరి మునయ్య, మురళి, బి వెంకటరామయ్య, సుబ్బారావు లు అక్షతల కలశానికి ఘన స్వాగతం పలికారు. విజయ రామ మంత్రాన్ని జపిస్తూ గ్రామ వీధుల గుండా అక్షతలను ప్రదర్శనగా తీసుకెళ్లి శ్రీ కోదండ రామస్వామి దేవాలయంనందు భద్రపరిచారు.మండలంలోని అన్ని గ్రామాలకు డిసెంబర్ 22వ తేదీన పంపించడం జరుగుతుందన్నారు. అక్షితలతో పాటు ఆహ్వాన పత్రము అయోధ్య రామ మందిర చిత్రపటం ప్రతి గృహానికి జనవరి ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు చేరవేస్తామని చెప్పారు.

# నూతన టీటీడీ కళ్యాణ మండప శంఖుస్థాపన

**విశాలాంధ్ర - నంద్యాల :** నంద్యాల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో 9 కోట్ల 60లక్షల రూపాయల అంచనాతో నిర్మించనున్న నూతన టీటీడీ కళ్యాణ మండపాన్ని బుధవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషలు శంఖుస్థాపన నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్పర్సన్ మాబన్నీసాలకు టీటీడీ వేదపండితులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు.వేద మంత్రోచ్చరణలతో అత్యంత వైభవంగా శంఖుస్థాపన కార్యక్రమం, అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓల సహాయ సహకారంతో 2022 నవంబర్ 30వ తేదిన టిటిడి వారు కళ్యాణమండప నిర్మాణానికి నిధులను మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి, ప్రస్తుత చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణమండప నిర్మాణానికి అత్యంత విలువైన స్థలాన్ని దానం చేసిన ఎలుకూరి కుటుంబ సభ్యులను

ప్రత్యేకంగా అభినందించారు. కళ్యాణ మండపం 18నెలల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, స్థల దాతల కుటుంబ సభ్యులు ఎలుకూరు సుగుణ కుమార్, కుమారస్వామి, సురేష్, సునీల్, ఫణికుమార్, నాగరాజు,వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్

మహేశ్వరరెడ్డి,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సిద్ధం శివరాం, విజయశేఖర్రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరా యుడు, 13వ వార్డు ఇంచార్జి కాల్వ నాగరాజు,వైఎస్సార్సీపీ నాయకులు కల్లూరు రామలింగారెడ్డి, నెరవాటి సత్యనారాయణ, దేశం సుధాకర్ రెడ్డి, రాజారాం,ఆర్వీ సుబ్బారెడ్డి, టీటీడీ ఛీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు,కాంట్రాక్టర్ ఎన్‌జెఆర్,కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# బహుజనులందరూ సమిష్టిగా రాజ్యాధికారానికై కృషి చేయాలి

**విశాలాంధ్ర - పాణ్యం :** సమాజ్ వాది పార్టీ వేదికగా బహుజనులందరూ సమిష్టిగా రాజ్యాధికారానికై కృషి చేయాలని సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు పెరుగు శివకృష్ణ యాదవ్ అన్నారు. సమాజ్ వాది పార్టీ వ్యవస్థాప కులు మూలయం సింగ్ యాదవ్ జయంతి కార్యక్రమం నంద్యాల జిల్లా సమాజ్వాది పార్టీ అధ్యక్షులు పెరుగు శివ కృష్ణ యాదవ్ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో ఆవరణలోని అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం నిర్వహించడం జరిగింది. పశ్చిమ రాయలసీమ జిల్లాల సమాజ్వాది పార్టీ కోఆర్డినేటర్ పాండురంగ యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడించబడే వర్గాలే పాలించబడే స్థితికి రావాలన్నదే ములయం సింగ్ ప్రధాన ఆశయమని,ఆ దిశగా సమాజ్వాది పార్టీ ద్వారా నేతాజీ నిర్విరామంగా కృషి చేశారన్నారు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా నేతాజీ బాటలో మనమందరం నడవవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు పెరుగు శివ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ మూలయం సింగ్ యాదవ్ ఆశయాల సాధన కోసం సమాజ్వాది పార్టీ వేదికగా బహుజనులందరం రాజ్యాధికారం దిశగా పయనించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో నంద్యాల జిల్లాలో సమాజ్వాది పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా ముందుకు కదులుతున్నామని జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల నేతలు సమాజ్వాది పార్టీకి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అండగా ఇచ్చే సహకరించాలన్నారు. తదనంతరం ములాయం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు వనం వెంకటాద్రి,బీసీ సంఘం నాయకులు బోయ సురేష్ బాబు,బాలరాజు యాదవ్, విద్యార్థి సంఘం నేత ప్రతాప్, దళిత సంఘాల నాయకులు సుబ్బారావు,శ్రీనివాసులు,నాగరాజు,సుబ్బయ్య, మహేష్ తదిత రులు పాల్గొని ములాయంసింగ్ యాదవ్ కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## అభివృద్ధి సంక్షేమ జగన్ తో సాధ్యం

**విశాలాంధ్ర - బనగానపల్లె :** అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సాధ్యమవు తుంది డిప్యూటీ సీఎం అంజాద్ భాష, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎరుబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర నియోజవర్గ కేంద్రం అయినటువంటి బనగానపల్లె పట్టణంలో నిర్వహించారు. ముందుగా పట్టణ శివారులోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు సమావేశం నిర్వహించిన అనంతరం సాయంత్రం పెట్రోల్ బంక్ కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సాధ్యమవుతుందన్నారు. రాజశేఖర్ రెడ్డి రైతుల కొరకు రుణమాఫీ, పేదల ఆరోగ్యం కొరకు ఆరోగ్యశ్రీ మరియు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పించి నామినేటెడ్ పదవులు కల్పించారన్నారు. నియోజవర్గంలో డిబిటి ద్వారా నేరుగా 183197 మంది బీసీ లబ్ధిదారులకు 409.30 కోట్లు, 95 737, ఎస్సీ లబ్ధిదారులకు 306.44

కోట్లు 14,956 మంది ఎస్టీ లబ్ధిదారులకు 24.85 కోట్లు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో కాటసాని ఓబుల్ రెడ్డి, వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, నంద్యాల జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, చల్లా శ్రీలక్ష్మి, కాటసాని తిరుపాల్ రెడ్డి, అబ్దుల్ ఖైర్, అబ్దుల్ ఫైర్ సర్పంచి ఈసారి ఎల్లమ్మ, ఎంపీపీ మానసవీణ, ఎంపీటీసీ జడ్పిటిసిలు, తిమ్మాపురం సురేష్ రెడ్డి, కే డి సి బ్యాంక్ చైర్మన్ నిలి శ్రీనివాసులు, ప్రతాప్, నియోజవర్గానికి చెందిన వైసిపి కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణనపై శిక్షణ

**విశాలాంధ్ర - జూపాడుబంగ్లా :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కుల గణన పై బుధవారం ఈఓఆర్డి చక్రవర్తి డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ శిక్షణా సమావేశానికి వాలంటీర్లు ,సచివాలయ సిబ్బందికి కులగణనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి ఇంటింటికి వెళ్లి కులగనన చేపట్టాలని ఆదేశించిందన్నారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వారి వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కుల గణన సర్వేలో అనుసరించాల్సిన పద్ధతులను వారికి వివరించారు. కుల గణన మండల మానిటరింగ్ అధికారి ఏ.హనుమంతు ఏయస్ఓ కులగణన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని కుల గణనకు వచ్చిన సందేహాలను వారికి తెలియ చేయడమైనది. అనంతరం కుల గణన మండల మానిటరింగ్ అధికారి ఏ హనుమంతు మాట్లాడుతూ

మాట్లాడుతూ ఈ కులగణన సకాలంలో పూర్తి చేయాలనీ సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు అలాగే కులగణన ప్రారంభం మొదటి రోజున గ్రామంలో వున్న ప్రజాప్రతినిధులైన యం.పి.పీ, జెడ్పీటీసీ, సర్పంచ్ మరియు ఇతర ప్రజాప్రతినిధుల కుటుంబాలను మొదటగా కుల గణన సర్వే చేయాలనీ వారికి సూచించారు. త్వరిదిగ దిన ఈ కులగలను పూర్తి చేయాలని సచివాల సిబ్బందికి వాలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం అంబమ్మ, గ్రామ సచివాల సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ

**విశాలాంధ్ర-అవుకు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన పై సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 27 నుండి సమగ్ర కుల గణన జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని అన్నారు. గ్రామ వాలంటరీలు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబం సభ్యుల వివరాలను నమోదు చేయాలని అన్నారు. కుల గణనలో ఎలాంటి

అవకతవకలు జరగకుండా పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. కుటుంబ యజమాని, వారి కుటుంబ సభ్యుల కుల వివరాలు, ఆస్తి వివరాలు కుటుంబ యజమానులు అంగీకారంతో మొబైల్ అప్లికేషన్ లో అప్లోడ్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రామకృష్ణ వేణి, నిజాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవులకు మీరేమి చేసారో చెప్పండి

**విశాలాంధ్ర - వెలుగోడు :** హరీష్ కుమార్ యాదవ్ రామచంద్ర యాదవ్ ను విమర్శించే ముందు నీవు యాదవులకు ఏమి చేసావో కొంచెం చెబుతారా,యాదవ కార్పొరేషన్ ద్వారా ఒక్క యాదవునికి ఉపాధి కల్పించారా చెప్పండి అని జాతీయ బి.సి.సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి, బీసీవై పార్టీ నంద్యాల జిల్లా సమన్వయ కర్త రఘు రాముడు యాదవ్ అన్నారు. బుధవారం వెలుగోడులో విలేకర్లతో మాట్లాడుతూ బీసీవై పార్టీ పెట్టిన ఒక నెలకే 500 కంపెనీ లను పిలిపించి 30 వేలకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించారు. ముఖ్యమంత్రి జగన్ పదవులు ఇచ్చారంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి.లకు 33 శాతం ఉండగా 23 శాతానికి తగ్గించి వేల పదవులను బి.సి.లకు రాకుండా చేసిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు.శ్రీ తిరుపతి వెంకటేశ్వర స్వామి ని తొలి దర్శనం చేసుకునే యాదవులకు చైర్మన్ పదవి ఇస్తానని మోసం చేసిన విషయం,యూనివర్సిటీ ఛాన్సులర్ల గా బి.సి.లకు ఎన్ని ఇచ్చారో చెప్పగలరా హరీశ్ కుమార్ అని ప్రశ్నించారు. బహుజనుల అభివృద్ధి కోసం పార్టీని స్థాపించి , రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ను విమర్శించడం తగదని అన్నారు.

## ఎల్లెల్సీ కాలువలో కొట్టుకొచ్చిన శవం

**విశాలాంధ్ర - పెద్దకడబూరు :** మండల పరిధిలోని నౌలేకల్, మేకడోణ గ్రామాల మధ్య ఎల్లెల్సీ కాలువలో గుర్తు తెలియని మగ శవం బుధవారం కొట్టుకొచ్చింది. అయితే ఎల్లెల్సీలో గంటల తరబడి శవం ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో శవం ముందుకు కొట్టుకుపోయింది. ఎల్లెల్సీలో శవం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు, పోలీసులకు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు.

## బస్సు యాత్రను జయ ప్రదం చేయండి

**విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ :** పట్టణంలో ఈ నెల 24వ తేది జరగబోవు సామాజిక సాధికార బస్సు యాత్రను జయ ప్రదం చేయాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో పలువురిని ఆహ్వానించడం జరిగింది. సామాజిక సాధికార బస్సు యాత్ర వివరాలు 24 వ తేదీ ఉదయం 10 గంటలకు వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద వాహనాలు సిద్దంగా ఉంటాయన్నారు. వైఎస్సార్ స్మృతి వనం లో ఉదయం 11 గంటలకు మంత్రుల బృందం 200 మంది తటస్తులతో ప్రత్యేక సమావేశం జరపనున్నారు. ఆతరువాత అక్కడే లంచ్ ఏర్పాటు చేశామన్నారు. ఆ తరువాత సామాజిక సాధికార బస్సు యాత్ర మోటార్ బైక్ ల ర్యాలీ స్వాగతిస్తూ ఉండగా వైఎస్సార్ స్మృతి వనం నుంచి బయలు దేరు తుంది. ఆత్మకూరు లోని నంద్యాల టర్నింగ్ నుంచి భారీ ప్రజా ర్యాలీ తో బస్సు యాత్ర కొనసాగుతుంది. గౌడ్ సెంటర్ లో ప్రధాన సమావేశం ఉంటుంది. మధ్యాహ్నం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ముంబాయ్ కి చెందిన మహిళా బృందంతో డోలు వాయిద్యాల సందడి ఉంటుంది. ఆదిలాబాద్ కళాకారులతో కొమ్ము డోల్లు, కేరళ డ్రమ్స్, కోలాటాలు, జానపద కళాకారుల స్వర విన్యాసం కలదని అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## కులగణన వేగవంతంగా చేయండి



**విశాలాంధ్ర - చాగలమర్రి :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని వేగవంతంగా చేయాలని ఎంపీడీఓ, మహబూబ్ దౌలా కోరారు.బుధవారం చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా శిక్షకుడు,మద్దూరు పంచాయితీ కార్యదర్శి స్వర్ణకుమార్ కులగణన చేయు విధానాలపై సచివాలయ సిబ్బంది,వాలంటీర్లుకు అవగాహన కల్పించారు. కులగణన ఈ నెల 27 నుండి 8 రోజుల పాటు నిర్వహిస్తారన్నారు.సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తమ పరధిలోని ఇంటింటికి వెళ్లి కుల,సామాజిక,ఆర్థిక కుటుంబ నేపధ్యాల ఆధారంగా మొబైల్ యాప్‌లో నమోదు చేసి ఈకేవైసీ తీసుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమం లో ఏఎస్ఓ దస్తగిరి,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.